తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ముత్యపుపందిరిపై
# కాళేయ కృష్ణభగవానుడు



తిరుమల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:

దేవదేవుడు శ్రీనివాసుడికి జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో రాత్రి మలయప్పస్వామి కాళేయమర్ధన కృష్ణుడు అలంకారంలో దర్శనమిచ్చాడు. రాత్రి వాహనమండపంవద్ద ముత్యపుపందిరిపై మలయప్ప వేంచేపుచేశారు. ఇక్కడ అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. అనంతరం స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో ముందుకు కదిలింది. భగవంతుడు అధిరోహించిన వాహనసేవను టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఈఓ ఏవి ధర్మారెడ్డి భూజాలపై మోసి భక్తిని చాటుకున్నారు ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఈఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఓ సదాభార్గవి ,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, సివిఎస్ఓ నరసింహకిశోర్ పాల్గొన్నారు.

# శివయ్య హుండీ రాబడి రూ.1.35కోట్లు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె వి సాగర్‌బాబు పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. లెక్కింపు సందర్భంగా ఆదాయాలకు సంబంధించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. 28రోజులకు హుండీ ఆదాయాలు రూ.1కోటి, 35లక్షల, 70వేల 612లు వచ్చినట్లు ఇఓ సాగర్‌బాబు వివరించారు. ఇక బంగారు000.077.000 మిల్లిలు వచ్చిందన్నారు. వవెండి నాగపడగల రూపంలో 435.650కిలోలు వచ్చిందని వివరించారు. విదేశీ కరెన్సి యుయస్‌ఏకు చెందినవి 66, మలేషియా కరెన్సి 53 శ్రీలంకకు చెందిన కరెన్సి 37నోట్లు యూనైటెడ్ అరబ్‌కు చెందినవి 9, ఖత్తర్ 20, నైజీరియాకు చెందిన 14 నోట్లు వచ్చినట్లు వివరించారు.

# బంగారు నెమలి వాహనంపై శివపుత్రుడు

కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్ధానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి ఉభయదేవేరులతో కలసి గణనాధుడు బంగారు నెమలివాహనంపై విహరిస్తూ భక్తులను అలలరించారు. స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం నెమలివాహనసేవను నిర్వహించగా...రాత్రి స్వామివారు బంగారు నెమలివాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, చినకాంపల్లె, కొత్తపల్లె, చిగరపల్లె, అగరంపల్లె, వడ్రాంపల్లె, దామరకుంట, కురప్పల్లె, గ్రామాదుల రెడ్డి వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వీరు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ అర్చకులు అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన బంగారు నెమలివాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాలు,



వివిధ సాంస్కృతిక ప్రదర్శనల నడుమ ఘనంగా గ్రామ పురవీధుల గుండా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, ఈఈ వెంకట నారాయణ, ఆలయ ఇన్‌చార్జి ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, స్థానిక సర ్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉభయదారులైన రెడ్డి వంశస్థులు పాల్గొన్నారు.




### ఆకట్టుకున్న ప్రత్యేక అలంకరణ

కాణిపాకం దేవస్ధానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన బంగారు నెమలివాహన సేవ సందర్భంగా ఉభయదారులచే చేపట్టిన ప్రత్యేక అలంకరణ ఎంతో ఆకట్టుకుంది. నెమలివాహన సేవ ఉభయదారులైన రెడ్డి వంశస్థులచే ఆలయంలో ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ఈసందర్భంగా ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్థంభం, ఆన్వేటి మండపం, అలంకార మండపంలను వివిధరకాల విదేశి, స్వదేశీజాతి పుష్పాలు, మామిడి తోరణాలు, అరటిచెట్లుతో సుందరంగా అలంకరించారు.

# సింహ వాహనంపై యోగ నరసింహుడు
## -ముత్యపు పందిరిపై బాలకృష్ణుడు



తిరుపతిరూరల్, సెప్టెంబర్20 ప్రభాతవార్త:

తుమ్మలగుంట శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడోరోజు బుధవారం ఉదయం అనంత తేజోమూర్తి యోగ నరసింహుని అవతారంలో సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు స్వామి మాడవీధుల్లో విహరించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వాహనం ముందు అశ్వాలు, వృభాలు నడుమ భక్తజన బృందాలు, చెక్కభజనలు, కోలాటాలతో స్వామిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ స్వామి వాహనసేవ అంగరంగ వైభవంగా ముందుకు సాగింది.

### ముత్యపు పందిరిలో బాలకృష్ణుడు

శ్రీకళ్యాణ వేంకన్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడోవ రోజు సాయంత్రం స్వామి బకాసురుడిని వదించిన బాలకృష్ణుడుని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయ దేవురులతో కలిసిన మలయప్పస్వామి బాలకృష్ణుని అవతారం ధరించి, ముత్యపు పందిరిలో సేద తీరుతూ భక్తులను ఆశీర్వదించారు. సింహ, ముత్యపు పందిరి వాహన సేవలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఆలయ ఇవో సుబ్రమణ్యంరెడ్డి, కంకణ భట్టాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా ఫిష్ హబ్‌ల ద్వారా విక్రయాలు చేపట్టాలి
## కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, మేయర్ శిరీష

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆంధ్రా ఫిష్ హబ్‌ల ద్వారా విక్రయాలు చేపట్టాలని, రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించేలా అన్ని ప్రముఖ నగరాల్లో అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, మేయర్ శిరీషలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మంగళం రోడ్డు, శ్రీరాం నగర వద్ద ఫిష్ ఆంధ్రాలో భాగంగా లబ్ధిదారు భావనా జ్యోతి కొత్తగా ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా లాంజ్‌ను నగర పాలక మేయర్ శిరీష జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డిలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర పాలక మేయర్ శిరీషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఫిష్ ఆంధ్రా హబ్‌లను ఏర్పాటు చేయాలని సంకల్పించారని అందులో భాగంగా బుధవారం తిరుపతి నగరంలో రాష్ట్రంలోనే మొదటి ఫిష్ ఆంధ్రా లాంజ్‌కు శ్రీకారం చుట్టామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2.12 లక్షల హెక్టార్‌లలోఆక్వా సాగు జరుగుతోందని, ఈరంగంపై మొత్తం 1.38 లక్షల మంది రైతులు ఆధారపడి ఉన్నారని, 2.27 మెట్రిక్ టన్నుల ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే మనరాష్ట్రం మొదటి స్థానంలో ఉందని అన్నారు. అలాగే మన జిల్లాలో 75 కమీ సముద్ర తీర ప్రాంతం, 70 వేల మంది అక్వారంగం పై ఆధార పడివున్నారని అన్నారు. దాదాపు మన జిల్లాలో ఆక్వా సాగు చూస్తే 2381 హెక్టార్లపైగా వుందని అన్నారు. మన తలసరి ఆక్వా ఉత్పత్తుల వినియోగం కేవలం ఏడు కేజీలుగా ఉందని, అత్యంత పోషక విలువలు చేపలందు ఉన్నాయని, ఆరోగ్యవంతంగా ఉండాలంటే నిపుణులు సూచనలు మేరకు కనీసం 25 కేజీల తలసరి వినియోగం రావాలని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప మేయర్ ముద్రనారాయణ, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస నాయక్, ఎల్‌డిఎం సుభాష్, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ యాసిన్ భాష, కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, ఎస్‌వియు ఆక్వా కల్చర్ హెడ్ నాగజ్యోతి, డిపిఎం ధనుంజయ్, విఎఫ్ఎ సునీల్ కుమార్, హబ్ ఆపరేటర్ రాజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చేపలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, మేయర్ శిరీష

## పాలారు చెక్‌డ్యామ్‌లో ఈతకు దిగి
# ఇద్దరు దుర్మరణం
## - ఒకర్ని కాపాడబోయి.. మరొకరు !!

కుప్పంరూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



వినాయక విగ్రహ నిమజ్జనం కోసం వచ్చిన వేర్వేరు కుటుంబాలకు చెందిన ఇద్దరు యువకులు మండలంలోని పెద్దవంక పాలారు చెక్‌డ్యామ్ వద్ద మృతి చెందారు. ఓ యువకుడు నీటమునగగా అతన్ని కాపాడేందుకు మరో యువకుడు నీటిలో దిగగా అతను సైతం మృతి చెందాడు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. తమిళనాడు రాష్ట్రం తిరుపత్తూరు జిల్లా కోనేరుకుప్పంకు చెందిన పూఅరసన్ (22), నాట్రంపల్లి సమీపం గాంధీనగర్‌కు చెందిన మురళి (23) అనే యువకులు వినాయక నిమజ్జనం కోసం తమ కుటుంబాలతో సహా పెద్దవంకకు వచ్చారు. అయితే పూఅరసన్ పాలారు చెక్‌డ్యామ్ వద్ద ఈత కొట్టేందుకు దిగాడు. అతను ఒక్కసారిగా నీట మునగగా అతన్ని కాపాడేందుకు నీటిలో దిగిన మురళి సైతం గల్లంతయ్యాడు. బుధవారం రాత్రి చీకటిపడే సరికి పోలీసులు స్థానికుల సాయంతో పూఅరసన్ మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహాన్ని వాణియంబాడి ఆస్పత్రికి తరలించారు. మురళి మృతదేహం కోసం గాలిస్తున్నారు. ఇద్దరు యువకుల మృతితో ఆ కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓటర్ల నమోదుకు పూర్తి సహకారం
## - కలెక్టర్ సగిలి షన్మోహన్



చిత్తూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటరుగా నమోదు చేయడానికి అధికారులతో పాటు రాజకీయ పార్టీల నాయకులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ కోరారు. కలెక్టరేట్‌లోని సమావేశహాలులో బుధవారం కలెక్టర్ సగిలి షన్మోహన్ డిఆర్ఓ రాజశేఖర్‌తో కలిసి ఎస్ఎస్ఆర్-2024పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఒకే ఇంట్లో 10 కంటే ఎక్కువ ఓట్లు వుంటే అలాంటి ఇళ్ళను గుర్తించి ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయడం జరిగిందని, ఈ నెల 22వ తేదీన మళ్ళీ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి ఫైనల్ ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల అధికారికి పంపడం జరుగుతుందన్నారు. వివాహం అయిన మహిళలు, ఇతర రాష్ట్రాలు, ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారి ఓట్లను గుర్తించి వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలని బిఎల్ఓలకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఇప్పటికే ఇలాంటి ఓటర్లను సాధ్యమైనంత వరకు తొలగించడం జరిగిందని, ఇంకా ఎవైనా వుంటే పరిశీలించి తొలగించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్ళతో సమావేశం నిర్వహించి 18 సంవత్సరాలు నిండి వారు ఇప్పటికి ఓటరుగా నమోదు చేసుకోకుంటే అలాంటి వారికి ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి అర్హత వున్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే
# 'జగనన్నకు చెబుదాం'
## -జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి



తొట్టంబేడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంను ప్రవేశపెట్టిందని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌హాలులో జగనన్నకు చెబుదాం కార్యక్రంమ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డిలు విచ్చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్పందన కార్యక్రమానికి మరింత మెరుగైన రూపమే జగనన్నకు చెబుదాం అని అన్నారు. స్పందనలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఇచ్చి వినతులు రూపంలో పరిష్కారం కాకపోతే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది కార్యక్రమంలోనే ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలోనే ప్రజల ముంగిటకు వెళ్ళి వారి సమస్యలకు పరిష్కారం అందించే దిశలో ప్రతి వారంలోని బుధ, శుక్రవారాల్లో మండలాల్లో కార్యక్రమం నిర్వహించడం జరగుతుందని కలెక్టర్ వివరించారు. ఇందులో భాగంగానే బుధవారం శ్రీకాళహస్తి మున్సిపాలిటీ, మండల పరిధిలోని అర్జీలు తీసుకుని పరిష్కరించే దిశగా అధికారులు ఇక్కడికి రావడం జరిగిందని ప్రజలు ఇచ్చిన అర్జీలకు రసీదులు ఇచ్చి చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులపై మరింత బాధ్యత పెరిగిందని నిబద్ధతతో పనిచేయా లని అన్నారు. ప్రజల నుంచి వినతిపత్రాలు తీసుకోవడం కాదు వాటిని పరిష్కరించేదిశగా చర్యలుతీసుకుంటామన్నారు. ఒకవేళ పరిష్కరించలేని పరిస్థితిలో అర్జీదారులకు కారణాలు వివరించి వారి సంతృప్తి మేరకు చర్యలుతీసుకుంటామన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేయడం అభినందనీయం అన్నారు.

ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ, వార్డు స్థాయిలో వాలంటీరు వ్యవస్థ ఏర్పాటు చేసి వారి వారి పరిధిలోని గృహాల ప్రజలతో సత్సంబం దాలు ఏర్పాటు చేసుకుని వారి బాగోగులు సమ స్యలు తెలుసుకుని అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని వాలం టీర్లను, నవరత్నాల ద్వారా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అనంతరం కలెక్టర్ పలువురు ప్రజలనుంచి వినతిపత్రాలు స్వీకరించారు. మొత్తం 81 సమస్యలకు సంబందించి వినతిపత్రాలు వచ్చాయి. కార్యక్రమంలో ఆర్డీవో కెఎస్.రామారావు, శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ అంజూరు తారకశ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, డిఎస్పీ బీమారావు, జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ, మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వినాయక సాగర్‌లో ఏర్పాట్లు భేష్





## టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

వినాయక సాగర్‌లో తిరుపతి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహంతో బాటు, వినాయక సాగర్‌లో నిమజ్జనం ఏర్పాట్లు వరకు చక్కగా నిర్వహిస్తున్నదని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణారెడ్డి అన్నారు. బుధవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని మూడవ రోజు పురస్కరించుకుని నిమజ్జనం నిర్వహించే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాల్గొనగా, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణలు పూజలు నిర్వహించి నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగల్లో మూడవ రోజు నిమజ్జనానికి మొదటి పెద్ద విగ్రహంగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ తరపున విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి, ఆధునికరించిన వినాయకసాగర్‌లో నిమజ్జనం చేయడం అభినందనీయమన్నారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించి మూడవ రోజు సంస్థంగా నిమజ్జనం నిర్వహించడం జరిగిందన్నారు. వినాయకుని వద్ద ఉంచిన లడ్డూ ప్రసాదాన్ని ఈ సంవత్సరం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్ జనార్ధన్ రెడ్డి వేలంలో 8 లక్షలకు పాట పాడుకుని దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. వినాయకసాగర్‌లో నిమజ్జనం కొరకు వచ్చే విగ్రహాల కొరకు మంచి నీరును నింపడం జరిగిందని, కొలనులో తెప్పలను వుంచడం, రిస్కూ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, నరేంద్రనాథ్, నారాయణ, కోటేశ్వరమ్మ, దూది కుమారి, ఉప కమిషణర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కెఎల్ వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, నాయకులు దేవదానం, వెంకటమునిరెడ్డి, తలారి రాజేంద్ర, అమరనాథ్‌రెడ్డి, దాసం ప్రసాద్‌రాజు, దుర్గం నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

### నిమజ్జనంను సమీక్షించిన ఎస్పి పరమేశ్వర రెడ్డి

తిరుపతి క్రైం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

వినాయక చవితి ఉత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు నిర్వహించినట్లు ఎస్పి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంగళం రోడ్డులోని వినాయక సాగర్ నిమజ్జనం ప్రాంతాన్ని ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి వినాయక సాగర్ కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్ల పై సమీక్షించారు. జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి మంగళం రోడ్డులోని వినాయక సాగర్‌ను పరిశీలించి పోలీస్ యంత్రాంగం గట్టి భద్రత ఏర్పాట్లతో పాటు బం దోబస్తు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పిలు ఎల్ అండ్ ఓ కులశేఖర్, ట్రాఫిక్, డిఎస్పి నరసప్ప, తిరుపతి డిఎస్పి మున్సి పల్ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం వారు పాల్గొన్నారు.

### ప్రశాంత నిమజ్జనానికి మేము సైతం !

తిరుపతి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:

తిరుపతిలో సోమవారం ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను బుధవారం ప్రశాంతంగా నిమజ్జనానికి తరలించేలా వరసిద్ధి వినాయక మహోత్సవకమిటీ ఏర్పాట్లు, సూచనలు చేస్తూ చక్కగా నిర్వహించారు. కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు గుండాల గోపీనాద్‌రెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, ఆర్సీ మునికృష్ణ, భాస్కర్ నాయుడు తదితరులు సహకరించారు. నిమజ్జనానికి విగ్రహాలు ఉదయం నుండి నగరంలోని ప్రదాన మార్గాల మీదుగా వినాయకసాగర్ చేరుకునేలా నిర్వాహకులు క్రమపద్ధతిలో ఆయా ఉత్సవ కమిటీలకు ముందుగానే రూట్‌మ్యాప్ ఇచ్చారు.

## బిజెపిలో మహిళలకు పెద్దపీట

– మాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



బిజెపిలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని, ఇందులో భాగంగానే 27 సంవత్సరాలుగా అమలుకు నోచుకోని మహిళా బిల్లును ఆమోదించి మహిళలకు పెద్దపీట వేసిన ఘనత బిజెపికి దక్కిందని మాజీ ఎంఎల్‌సి, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. గత 27 సంవత్సరాలుగా మహిళా బిల్లు ఆమోదించకుండా ఉండిందని, దాన్ని మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని పార్టీల సహకారంతో పార్లమెంటులో ఆమోదింపచేశారన్నారు. దీనికి నూతన పార్లమెంటు భవనం వేదిక కావడం హర్షణీయ పరిణామమని చెప్పారు. మహిళా బిల్లుకు నారీశక్తి వందన్ అంధినీయం అని పేరు పెట్టి త్వరలోనే దీని అమలుకు శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. కాగా, 2024 ఎన్నికలకు మాత్రం ఈ బిల్లు అమలు కాదన్నారు. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరిగితే అప్పుడు మహిళలకు 33 శాతం చట్ట సభల్లో రిజర్వేషన్లు అమలు చేస్తారని వాకాటి తెలిపారు. మోడీ సారథ్యంలో భారత్ వెలిగిపోతుందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని తుదముట్టించడం, చైనా ఆక్రమణలను తిప్పికొట్టడం, కరోనా సమయంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసుకురావడం.. ఇవన్నీ మోడీ సారథ్యంలోని బిజెపి తీసుకున్న ప్రజాసంక్షేమ నిర్ణయాలని ఆయన తెలిపారు. అంకిత భావం, ప్రజలకు సేవ చేయాలన్న తపన ఉంది కాబట్టే తిరుగులేని నాయకుడయ్యారన్నారు. ఎప్పటినుంచో మనం ఉపయోగించే పాస్‌పోర్టులు, ఆధార్‌కార్డులు, ఎన్నికల గుర్తింపు కార్డుల మీద భారత ప్రభుత్వం అని ముద్రించి ఉంటుందని, అది ఇప్పుడు బిజెపి మార్చిందనడం సబబు కాదని తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన ఆ కార్డులను విలేఖరులకు చూపారు. ప్రతిపక్షాలు ఏదో ఒక సాకుతో గగ్గోలు పెడుతున్నాయని, అభివృద్ధి చేస్తే అభినందించాలి గాని విమర్శలు చేయకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాకాటి నారాయణరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ నేతలు, అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఆరణి విజయభాస్కర్‌రెడ్డి, తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, తన్నీరు శేషగిరిరావు, రాచర్ల కృష్ణమూర్తి, బూరగ మనోహర్, బెజవాడ విజయ తదితరులు పాల్గొన్నార

## పక్కాగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

పాలసముద్రం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమంను క్షేత్ర స్థాయిలో పక్కాగా నిర్వహించాలని ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్ కుమార్ ఆదేశించారు. మండలంలోని శ్రీకావేరిరాజపురం పంచాయతీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమంను బుధవారం ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడానికి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందన్నారు. సర్వే అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన ప్రదేశాల్లో ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించి 8 రకాల జబ్బులకు చికిత్స నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏదైనా అత్యవసర కేసులు, ఆపరేషన్లు తప్పనిసరి కేసులు వుంటే వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు తరలించి వైద్యం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాలి మహేష్, పంచాయతీ కార్యదర్శి యశ్వంత్, ఎఎన్ఎం రేవతి, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సారె బహూకరణ:

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి కాణిపాకంలో జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా సారె అందించే సంప్రదాయం ఉంది. రాష్ట్ర దేవాదాయశాఖ ఆదేశాలతో ప్రధాన ఆలయాలకు సంబంధించిన ఉత్సవాల్లో మరో దేవాలయం సారె అందించే సంప్రదాయం ఆచరణలో ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు సంబంధించి గురువారం కాణిపాకం ప్రమాణాల దేవునికి శివయ్య సన్నిది నుంచి సారె అందించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఉదయం 11 గంటలకు సారె అందించనున్నట్లు ఇఓ సాగర్‌బాబు వివరించారు.

## వేళాపాళా లేని సచివాలయం.. ప్రజల అవస్థలు

వి.కోట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని జవునిపల్లి గ్రామంలోని గ్రామ సచివాలయానికి వేళాపాళా లేకుండాపోయింది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పంచాయతీ పరిధిలోని నక్కనపల్లి, చెరువుముందర ఊరు, మావత్తూరు, ఎగువపల్లి, చింతలకుంట తదితర గ్రామాల ప్రజలు వివిధ పనుల కోసం సచివాలయంకు వస్తుంటారు. అయితే బుధవారం మధ్యాహ్నం 12.30గంటలైనా సచివాలయ భవనంకు ఉద్యోగులు ఎవరూ రాలేదు. దీంతో గ్రామస్తులు చేసేది లేక వెనుతిరిగారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు సచివాలయ ఉద్యోగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## గోసంరక్షణ ట్రస్ట్‌కు లక్ష విరాళం

కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దేవస్థానంలో అమలవుతున్న శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ



ట్రస్ట్‌కు ఓ భక్తుడు బుధవారం లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఈమేరకు హైదరాబాద్‌కు చెందిన కొండ లీలారెడ్డి అనే భక్తుడు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమొత్తాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణికు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లె ఎంపీపీగా ప్రతాప్‌సుందర్ రాయల్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

తవణంపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



తవణంపల్లె మండల పరిషత్ అధ్యక్షుడిగా పట్నం ప్రతాప్ సుందర్ రాయల్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గోవిందరెడ్డిపల్లె ఎంపీటీసీ సభ్యురాలిగా వున్న ఎస్.గీత ప్రస్తుతం ఎంపీపీగా కొనసాగుతున్నారు. అయితే ఈమె వ్యక్తిగత కారణాలతో 45 రోజుల పాటు సెలవు పెట్టి విదేశాలకు వెళ్ళడంతో ఆమె స్థానంలో మల్లకుంట ఎంపీటీసీ సభ్యుడు, ప్రస్తుతం ఎంపీపీ–2 గా బాధ్యతలు నిర్వహిస్తున్న పట్నం ప్రతాప్ సుందర్ రాయల్ రెడ్డిని ఇన్‌చార్జి ఎంపీపీగా నియమిస్తూ జడ్పీ సీఈఓ జారీ చేశారు. ఈమేరకు బుధవారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన చేత ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో మండల వైకాపా నాయకులు అరగొండ కిషోర్‌కుమార్ రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, కరీం, ఉమామహేశ్వరరెడ్డి, నిరంజన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రవిరెడ్డి, కామాలూరు పూర్ణచంద్రారెడ్డి, రంజిత్‌రెడ్డి, బాబి, దాము, ప్రకాష్‌లతో పాటు పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు. నూతనంగా ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన ప్రతాప్‌రెడ్డిని అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈసందర్భంగా ఆయన విలేకులతో మాట్లాడుతూ
ఎంపీపీగా మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, మండల సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## డెయిరీ కార్మికులకు జనసేన, బిజెపి మద్దతు

చిత్తూరుటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



చిత్తూరు విజయ డెయిరీ ఎదుట సమస్యల పరిష్కరించాలనే డిమాండ్‌తో దీక్షలు చేస్తున్న కార్మికులకు బుధవారం జనసేన, బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. డెయిరీ ఎదుట దీక్షలు చేస్తున్న కార్మికులను జనసేన నాయకులు దయారాం, దేవినేని యశ్వంత్, లోచన్, బిజెపి నాయకులు చిట్టిబాబు, హరి బాబునాయుడు తదితరులు కలిసి డెయిరీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడానికి సత్వరం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డెయిరీ ప్రైవేటు పరం చేసినప్పటికీ సహకార రంగంలో వున్న సమయంలో డెయిరీ కార్మికులకు రావాల్సిన బకాయిలను సత్వరం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## చంద్రబాబుకు వస్తున్న ఆదరణ తట్టుకోలేకే అరెస్ట్



– తెదేపా రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబు

– కుప్పంలో వైద్యులు.. న్యాయవాదుల నిరసన

కుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్న విషయం తట్టుకోలేకనే కుట్రతో అరెస్ట్ చేశారని తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. మాజీ సిఎం చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు కుప్పంలో బుధవారం ప్రముఖ వైద్యులు, న్యాయవాదులు నిరసన తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రిలే నిరసన దీక్షల్లో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తి చంద్రబాబునాయుడు అన్నారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం పాటుపడే చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న జనాదరణ చూసి వైకాపా ప్రభుత్వం ఓర్వలేకపోతోందన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా వచ్చే ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిని చేయడం ఖాయమన్నారు. ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత గోపీనాథ్, నేతలు ఆంజనేయరెడ్డి, సత్యేంద్రశేఖర్, శాంతారాం, మణి, బాలు, డా॥ మంజునాథ్, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెయిటేజ్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి : బ్యాంకు రెడ్డెప్ప

చౌడేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో పదవీ విరమణ పొందిన మెసంజర్లకు వెయిటేజీ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ఎపి సహకారకేంద్ర బ్యాంకు ఉద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బ్యాంకు రెడ్డెప్ప కోరారు. రాష్ట్రంలోని 13జిల్లాల్లో దినసరి వేతనంతో పనిచేస్తున్న మెసంజర్లను క్రమబద్ధీకరించాలన్నారు. అదే విధంగా వారందరికీ ఇతర బ్యాంకుల్లోలాగా ఫించను సౌకర్యం కల్పించాలన్నారు. బదిలీల విధానాన్ని అమలు చేయాలన్నారు. ప్రమోషన్లలో రూల్‌ఆఫ్‌రిజర్వేషన్‌ను కల్పించాలన్నారు. పదవీ విరమణ పరిమితి మరో రెండేళ్ళు పొడిగించాలన్నారు. ఈనెల 21న శ్రీశైలంలో నిర్వహించు ఎపి సహకార బ్యాంకు అసోషియేషన్ సభలో తమ న్యాయపరమైన సమస్యలపై తీర్మానాలు చేయాలని ఆయన సూచించారు.

## అలరించిన చిన్నారుల నృత్య కచేరీ



చౌడేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి ఆలయం ముందు వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్ప బడిన వినాయకుని విగ్రహం వద్ద నిర్వహించిన చిన్నారుల నృత్య కచేరీ చూపరులను అలరించింది. ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. రాత్రి నృత్య కచేరీ, మ్యాజిక్‌షో వంటి కార్యక్రమాలు జరిగాయి. విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రూరల్ సిఐగా ఈశ్వర్‌రెడ్డి బాధ్యతలు

కుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



కుప్పం రూరల్ సిఐగా ఈశ్వర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన అనంతపురం జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ రూరల్ సిఐగా పనిచేస్తున్న రియాజ్ అహ్మద్ చిత్తూరు విఆర్‌కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా నూతన రూరల్ సిఐ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రజలు కూడా ఇందుకు తమవంతు సహకారం అందించాలని కోరారు.

## ఘనంగా వినాయక విగ్రహ నిమజ్జనం

శాంతిపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



శాంతిపురంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు. యువత డప్పుల హోరు, బాణసంచా కాల్పుల మధ్య వినాయక విగ్రహాన్ని ఊరేగించి నిమజ్జనంకు తరలించారు. అంతకు ముందు స్వామివారి లడ్డూను వేలం వేయగా శాంతిపురంకు చెందిన నాయకనేరి హరియాదవ్ 48వేలకు లడ్డూను దక్కించుకున్నారు. రాళ్లబూదుగూరు ఎఎస్సై త్యాగరాజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు. కార్యక్రమాల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## చూసిన కనులదే భాగ్యం

కోట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



కోటలోని మహాలక్ష్మమ్మ వీధిలో వినాయక స్వామి విగ్రహానికి యువత ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక స్వామి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు గణేష్ ఉత్సవ వ్యవస్థాపక అధ్యక్షులు మంగాపురం రమేష్‌బాబుకు యువత పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. అనంతరం రమేష్‌బాబు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా విఘ్నేశ్వరుడి దీవెనలతో కోట గ్రామం సుభిక్షంగా ఉండాలని, యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చెందోడు వడ్డిపాలెంలో వినాయకుని విగ్రహం వద్ద కబడ్డీ పోటీలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. కబడ్డీ పోటీలను తిలకించేందుకు పెద్దసంఖ్యలో యువకులు తరలివచ్చారు. అదేవిధంగా పలు గ్రామాల్లో బుధవారం వినాయకుని ట్రాక్టర్లలో ఊరేగింపుగా వాకాడు మండలం తూపిలిపాలెం వద్ద సముద్రానికి తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

## చంద్రబాబును జైలు నుంచి విడుదల చేసే వరకు పోరాటం ఆగదు

– తిరుపతి జిల్లా టీడీపీ బీసీసెల్ నాయకులు తీగల సురేష్‌బాబు



కోట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ అక్రమమని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పాశం సునీల్‌కుమార్ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతుగా బుధవారం కోట మండల బీసీసెల్ నాయకులు తీగల సురేష్‌బాబు, గూడూరు డివిజన్ బిసిసెల్ నాయకులు కందల బాలకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసిసెల్ నాయకులు సురేష్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించారు. ముమ్మాటికీ ఇది కక్ష సాధింపు చర్యేనని ఆరోపించారు. చంద్రబాబుపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తేయాలని, తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, పల్లం శ్రీనివాసులు, చాపల శ్రీనివాసులు, తిన్నెలపూడి మాజీ సర్పంచ్ పురిణి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న టిడిపి దీక్షలు

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేస్తున్న దీక్షలు బుధవారం కొనసాగాయి. తిరుపతి పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశ విదేశాల్లో చంద్రబాబునాయుడుకు మద్దతుగా జరుగుతున్న నిరసన ప్రదర్శనలను ఆయన ఉదహరించారు. మంచి పేరు ఉన్న మచ్చలేని నాయకుడైన చంద్రబాబును అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, వైసీపీకి త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మురళీరెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో నేత్రదానం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని ఆచార్య భరద్వాజ సేవాసంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో భాగంగా బుధవారం మరో నేత్రదానం అందింది. సాయినగర్‌కు చెందిన నాగరాజు మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యుల అంగీకారంతో కార్నియాను సేకరించి చెన్నై శంకర్ నేత్రాలయకు పంపించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవాసంస్థ సభ్యులు పంపించారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనాలు

దొరవారిసత్రం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కరపాక, పోలిరెడ్డిపాలెం, పూలతోట, కట్టవపల్లి, శింగనాలత్తూరు, తనయాలి, బూదూరు, నేలపట్టు, మైలాంగం తదితర గ్రామాల్లో మూడురోజుల పాటు వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుపుకున్నారు. బుధవారం గ్రామాల్లో వినాయక విగ్రహాలను బ్యాండుమేళం, తప్పెట్లు తాళాలతో ఊరేగించి నిమజ్జనం చేశారు. వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వీధివీధినా జాతరలా సంబరాలు జరుపుకున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను తనిఖీ చేసిన తహశీల్దార్

దొరవారిసత్రం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను గ్రామాల్లో సర్వే చేస్తున్న విషయం తెలిసిందే. బుధవారం దొరవారిసత్రం మండలం పూలతోట సచివాలయం పరిధిలోని చవటకండ్రిగ గ్రామంలో తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ శింగయ్య వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఎన్ఎంలు ఇంటింటికి తిరిగి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్వే చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం అక్కడ ఉన్న సిబ్బందికి సూచనలు, సలహాలిచ్చారు.

## ఘనంగా వినాయక నిమజ్జనాలు

నాయుడుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



నాయుడుపేట ప్రాంతంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను బుధవారం నిమజ్జనానికి తరలించారు. మూడురోజులుగా పూజలు అందుకున్న గణనాథుడిని నిమజ్జనానికి తరలించేందుకు యువత భారీగా ఏర్పాట్లు చేశారు. తప్పెట్లు, తాళాలు, బ్యాండు మేళాలు, బాణాసంచా వేడుకలతో గణనాథుడిని నిమజ్జనానికి తీసుకెళ్లారు. ఎక్కువ సంఖ్యలో వాకాడు మండలం తూపిలిపాలెం సముద్రంలో నిమజ్జనం చేశారు.

## మహిళ బిల్లుపై హర్షం

కోట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త



దశాబ్దాలుగా మహిళా లోకం నిరీక్షణకు భారత ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో లోక్ సభలో మహిళా భిల్లు ప్రవేశ పెట్టడం పై నేడు మహిళాలోకంతా హర్షం వ్యక్తం చేస్తుందని కోట మండల భాజపా మహిళా అధ్యక్షురాలు కిలా మంగమ్మ చెప్పారు. కోటలో ఆమె మాట్లాడుతూ మహిళ సాధికారిత ధిశగా అడుగులు పడుతున్నాయన్నారు. విధాన నిర్ణయాల్లో వారి భాగస్వామ్యన్ని పెంచేలా చరిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం మహిళా ప్రాతినిధ్యం పెరుగుతందన్నారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు. అన్ని రంగాలోల్ల మహిళ ఇక ముందు వరుసులో ఉంటారని పేర్కొన్నారు. మండలశాఖ అధ్యక్షులు డా. రమేష్‌బాబు మాట్లాడుతూ చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయే రోజున్నారు. విధానాల రూపకల్పనలో నారీశక్తి సాధ్యమైనంత ఎక్కువగా బాగస్వామ్యం వహించాలన్నారు. నారీశక్తి వందన్ అధినియమ్ ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవు తుందన్నారు.

## వైసీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

– మండల కన్వీనర్ వెందోటి కార్తీక్ రెడ్డి



బాలాయపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

మండలంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ నూతన కన్వీనర్ వెందోటి కార్తీక్ రెడ్డి తెలిపారు. మండల వైసీపీ కన్వీనర్‌గా నియమించినందుకు రామ్‌కుమార్‌రెడ్డిని సత్కరించి కార్తీక్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో పెద్ద బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా 2024 ఎన్నికల్లో పార్టీకి భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



– ఏరియా కోఆర్డినేటర్ ఆదినారాయణ

బాలాయపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

డ్వాక్రా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా కోఆర్డినేటర్ ఆదినారాయణ సూచించారు. బాలాయపల్లి సంఘమిత్ర కార్యాలయంలో 18వ వార్షికోత్సవ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుని సకాలంలో చెల్లించాలన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. సమావేశంలో ఏపీఎం శ్రీనివాసులు, ఏపీవో మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు.

## అడక్కుండానే వరాల జల్లు కురిపిస్తున్న సీఎం

– వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

బాలాయపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



సీఎం జగన్మోహన్‌రెడ్డి అడక్కుండానే వరాల జల్లు కురిపిస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా దక్కిలి మండలంలోని చాకలిపల్లి హరిజనవాడ గ్రామంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి గ్రామస్థులు బ్రహ్మరథం పట్టారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా అంటూ గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసినా 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. లింగసముద్రం సచివాలయం పరిధిలోని చాకలిపల్లిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

## వైసీపీ పార్టీ వారికి అన్యాయం చేసిన ఎమ్మెల్యే ఆనం

– వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి వైసీపీ పార్టీలో ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడిచి టీడీపీతో చేతులు కలిపారని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. వెంకటగిరి పట్టణం బంగారుపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ కోసం పని చేసిన వారికి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా టీడీపీ వారికి ఇచ్చారని స్థానికులు రామ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆనం నియోజకవర్గంలో పార్టీకి నష్టం కలిగిస్తున్నారని సీఎం జగన్మోహన్‌రెడ్డి తెలుసుకుని పక్కన పెట్టినట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఇస్తామన్నారు. తాగునీరు సక్రమంగా రావడంలేదని, వీధి దీపాలు వెలగడంలేదని తదితర సమస్యలను స్థానికులు రామ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట కమిషనర్ వెంకటరామయ్య, కౌన్సిలర్లు ఢిల్లీ బాబు, సుబ్బారావు, గోపాల కృష్ణ, జానకిరామయ్య, వహీదా, నాయకులు మురళీకృష్ణ, కోటేశ్వరరావు, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## కక్షతోనే చంద్రబాబునాయుడుపై కేసు

– టీడీపీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సత్యనారాయణ

వెంకటగిరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



మాజీ సీఎం చంద్రబాబునాయుడుపై వైసీపీ ప్రభుత్వం కక్ష తోనే అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారని టీడీపీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి అవ్వరు సత్యనారాయణ తెలిపారు.. చంద్రబాబునాయుడుకు సంఘీభావంగా 8వ రోజు వెంకటగిరిలో నాయకులు నిరాహార దీక్షలు చేపట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్ వలన ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సంపాదించినట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఎత్తేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. టీడీపీ వారిపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్యనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు పప్పు చంద్రమౌళిరెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

## సాగర తీరంలో నిమజ్జనాల సందడి

కోట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త

గూడూరు డివిజన్‌లోని నాయుడుపేట, సూళ్లూరుపేట, గూడూరు, వంటి పట్టణాల నుంచి కాకుండా ఆయా ప్రాంతాల నుంచి గణపతి నిమజ్జనాలకు ట్రాక్టర్లు వినాయకుని విగ్రహాలు తరలి రావడంతో కోట, వాకాడు మండలాల్లోని సాగర తీరంలో సందడి నెలకొంది. గణపతి ఉత్సవాల్లో బుధవారం మూడు రోజు కావడంతో నిమజ్జనానికి సాగర తీరానికి తరలివస్తున్నాయి. నాయుడుపేట నుంచి గూడలి మీదగా వాకాడు మండలం తూపలిపాళెం సముద్రంలోకి నిమజ్జనం చేస్తున్నారు. మరి కొందరు కోట మండలం తీర ప్రాంతం గ్రామమైన శ్రీనివాస్‌సత్రం సముద్రంలో నిమజ్జనం చేస్తున్నారు. ట్రాక్టర్లుల్లో భారీ విగ్రహాలను తరలిస్తున్నారు. వందలాది విగ్రహాలను ఇప్పటికి వస్తున్నాయి.

## రిలేదీక్షలకు అనుమతి ఇవ్వకపోవడం శోచనీయం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



పవిత్రపుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో రిలే నిరాహారదీక్షలకు కూడా అనుమతి ఇవ్వకపోవడం దారుణమని శాంతియుతంగా నిరసన తెలిపేందుకు కూడా స్వేచ్ఛలేకుండా పోయిందని రాష్ట్రంలో నియంతపాలన సాగుతోందని తిరుపతి పార్లమెంటు తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నరసింహయాదవ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విడుదలకోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసేందుకు కూడా పోలీసుల అనుమతి ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు పెట్టడం చూస్తే వైకాపా ప్రభుత్వం అరాచకానికి పరాకాష్ట అని తెలిపారు. నారాచంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జగన్‌మోహన్‌రెడ్డి సైకోలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ ప్లేకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు, రాష్ట్ర కార్యదర్శులు దశరధాచారి, రెడ్డివారిగురవారెడ్డి, తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, మునిరాజయాదవ్, జిలానీ, సుబ్బయ్య, ఢిల్లీబాబు, సురేష్, పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు తరలిరండి

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



పేదలకు ఆత్మగౌరవం పెరగాలంటే ప్రభుత్వం భూములు పంచాలని, తండ్రి ఆశయాలను నెరవేర్చాలన్న తపన ముఖ్యమంత్రికి లేకపోవడం విడ్డూరమని ఈనెల 25న జరిగే రాష్ట్ర మహాసభలకు పెద్దసంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆవులశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేదలకు ఆత్మగౌరవం తగ్గాలంటే ప్రభుత్వం సాగుభూములు పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే రాయలసీమ జిల్లాల నుంచి వలసలు ప్రారంభం అయ్యాయని గ్రామీణ ప్రాంత పేదల ఆత్మగౌరవం పెరగాలంటే ప్రతి పేదవాడికి కోనేరు రంగారావు భూకమిటీ సిఫారసుల మేరకు రెండున్నర ఎకరాల సాగుభూమి అందించాలని, ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పోరంబోకు భూములు, బంజరు భూములు, మిగులు భూములు ఎక్కడ ఉంటే అక్కడ అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జాలు చేస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. సిఎం 32లక్షల మంది పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని చెప్పున్నారని అయితే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తే వేలాది మంది పేదలు పాల్గొంటున్నాన్నారు. సమావేశంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ, సిహెచ్ ప్రభాకర్, సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణ, కత్తిరవి, శ్రీరాములు, చెంచమ్మ, ధర్మయ్య, శివకుమార్, శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, మహేష్, చంద్ర, మణి తదితరులు పాల్గొన్నారు.

## తూ..తూ..మంత్రంగా గ్రామసభ

-జెసిబి రాలేదని రాత్రి వరకు తొలగని మురుగునీరు

తొట్టంబేడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని చోడవరంలో కాలువలు పూడ్చివేయడం తో మురుగునీరంతారోడ్లపైనే ప్రవహిస్తోంది. దీనిపై ఎంపిడిఓ సురేష్‌బాబు ఆదేశాల మేరకు సీనియర్ పంచాయతీ కార్యదర్శి కందుకూరి ఆనందబాబు బుధవారం గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో మురుగునీరు తొలగించేందుకు చర్యలు చేపట్టామని సోషల్‌మీడియా గ్రూప్‌లో ఫోటోలు పెట్టారు. అయితే గ్రామస్తులు మాత్రం మురుగునీటిని తొలగించలేదని పాత్రికేయులకు తెలిపారు. రాత్రి 9గంటలకు జెసిబి వచ్చి మురుగునీరు తొలగిస్తుందని పంచాయతీ కార్యదర్శి ఆనందబాబు తెలిపారు. అయితే ఈసమస్య ఎందుకొచ్చింది అన్నదిశగా పంచాయతీ కార్యదర్శి గ్రామసభను నిర్వహించారు. కాలువపక్కన పేరుకుపోయిన మట్టిని తొలగించలేమని గ్రీన్ అంబాసిడర్లు తెలపడంతో వారు ప్రయత్నించగా ఫలితం లేకుండా పోయింది. అయితే ఫోటోలు మాత్రం నీటిని తొలగిస్తున్నట్లు సోషల్‌మీడియాలో పెట్టడం వారు ఏమాత్రం పనిచేస్తున్నారో అర్ధమవుతోంది. మురుగునీటి వల్ల గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. దీనిపై గ్రామస్తులు ఎంఎల్ఏ, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తున్నట్లుతెలిపారు. అయితే రాత్రి 9గంటల వరకు మురుగునీరుతొలగించకపోవడం శోచనీ యం.

## ఎంజిఎం ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



పట్టణంలోని కెవిబిపురం మండలంకు చెందిన ఏ.బాబు గత కొద్దిరోజులుగా కడుపు నొప్పితో బాధపడుతూ ఈనెల 8వ తేదీన ఎంజిఎం ఆస్పత్రిలో చేరారు. ఎంజిఎం హాస్పిట్ డాక్టర్ చావలి శివకిషోర్(జీర్ణ సంబందిత వ్యాధి నిపుణులు) తగిన వైద్యపరీక్షలు చేసి గ్యాస్టిక్ అవుట్‌లెట్ అబ్‌స్ట్రక్షన్ అనే వ్యాధితో బాధపడుతన్నావని వెంటనే కడుపులో ఆపరేషన్ చేయాలని బాబుకి తెలిపారు. భోజనం తర్వాత వాంతులు, బరువుతగ్గడం వంటి లక్షణాలు వుంటాయని తెలిపారు. వెంటనే బాబు కుటుంబసభ్యులు ఆపరేషన్‌కు ఒప్పుకోవడంతో ఈనెల 11వతేదీన డాక్టర్ వివేక్‌చైతన్య పర్యవేక్షణలో డాక్టర్ లాస్య(అనస్తీషియా), సహకారంతో డాక్టర్ చావలి శివకిషోర్‌లు శ్రమించి ఆపరేషన్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎంజిఎం ఆస్పత్రి డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శస్త్రచికిత్స విజయవంతం చేసిన వైద్యులను అభినందించారు. ఆస్పత్రిలో 24గంటలు వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని, ఆరోగ్యశ్రీ వైద్యసేవలు మరియు అన్ని అన్ని రకాల ప్రముఖ బీమా వైద్యసేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తామని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపరేషన్‌ను చేసి తమ ప్రాణాలును కాపాడిన ఎంజిఎం ఆస్పత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సత్యవేడు వైకాపా మండల కన్వీనర్‌గా సుశీల్ కుమార్ రెడ్డి

సత్యవేడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :

సత్యవేడు వైకాపా మండల కన్వీనర్‌గా సుశీల్ కుమార్ రెడ్డి మరోమారు ఎన్నికయ్యారు. 2014లో పార్టీ అధికారంలో లేనప్పటి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఫలితంగా అధిష్టానం మరోమారు ఆయనకు మండల కన్వీనర్‌గా అవకాశం కల్పించనట్లు తెలిసింది. ఈనేపధ్యంలో స్థానిక పార్టీ నాయకులు, మహిళ కార్యకర్తలు బుధవారం పూలమాలలతో ఆయన సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిమూలం, జిల్లా నాయకులుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం గర్వించదగ్గ విషయం

-మోడీ ప్రభుత్వ నిర్ణయంపై బిజేపి నేతల హర్షం

తిరుపతి(విద్య) సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకురావాలని మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకో వడం గొప్ప విషయమని, దీనిని దేశ ప్రజలందరూ ప్రత్యేకంగా అభినందిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం బిజెపి ఆధ్వర్యంలో 'థ్యాంక్యూ మోడీజీ' అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సంఘటనగా ఆయన అభివర్ణించారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమైతే.. నేడు ప్రధాని మోడీ చేసి చూపించాడని, ఆ ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మునిసుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, అసెంబ్లీ కన్వీనర్ అజయ్‌కుమార్, నాయకులు డా॥శ్రీహరి, నరేష్, శరత్, పార్థసారథి, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## కేబినెట్ నిర్ణయాలపై ఉద్యోగుల హర్షం

– ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నగరి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:



కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వరాలు కురిపించడం పట్ల స్థానిక మున్సిపల్ ఉద్యోగులు సంతోషం సంతోషాన్ని వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం మున్సిపల్‌కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకంచేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు మునిమోహన్, కార్యదర్శి భారతిలు మాట్లాడుతూ కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు విరమణ పొందే సమయానికి ఇంటి స్థలం లేని వారికి కచ్చితంగా ఇంటి స్థలం ఏర్పాటు చేయడం ఉద్యోగులకు వారి పిల్లలకు ఆరోగ్యశ్రీ పథకం వర్తించేయాలని, ఉద్యోగుల పిల్లలకు ఫీజు రీయంబర్స్ మెంట్ వర్తింపచేయాలని నిర్ణయం తీసుకోవడం, అలాగే కాంట్రాక్టు ఉద్యోగులు క్రమబద్ధీకరణ ప్రభుత్వ ఉద్యోగులకు బీపీఎస్ అమలు ముసాయిదా బిల్లులపై చర్చలు నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగరి పురపాలక సంఘం ఉద్యోగ సంఘ సభ్యులు మేనేజర్ శేఖర్, రెవెన్యూ అధికారి ఎం.జి.మణిశంకర్, అసిస్టెంట్ ఇంజనీరు కె.రమేష్, ఎం.నవీన్, సీనియర్ అసిస్టెంట్ ఎం.చంద్రకాంత్, జూనియర్ అసిస్టెంట్‌లు టి.కుమార్, జి.లీలావతి, ఎస్.ఉష, జె.మోహన్, ఏ.కిషోర్ కుమార్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదానం

రేణిగుంట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:



రేణిగుంట జీఎం స్ట్రీట్ సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమ మండపంలో బుధవారం దరియా అనిల్‌కుమార్ సుమశ్రీ లక్ష్మి దంపతులు బుధవారం అన్న ప్రసాదం వితరణ చేశారు. సర్పంచ్ నాగేషం ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులను, శ్రీ వినాయక స్వామిని దర్శించుకున్న ప్రముఖులను అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్, ముఖ్య సలహా దారులు జూలియన్ రాజు శాలువలతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో వైసీపీ యువ నాయకుడు అరుణ్, కమిటీ సభ్యులు పవన్, సుమన్, ప్రభు, రంజిత్, ప్రదీప్, సుబ్బు, ధనంజయులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా గణేష్ నిమజ్జన వేడుకలు

శిబిరాల వద్ద ప్రసాదాల పంపిణీ

నగరి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:



వినాయక చవితిని పురస్కరించుకుని పలు ప్రాంతాల్లోఏర్పాటు చేసిన భారీ వినాయక ప్రతిమలు బుధవారం నిమజ్జనానికి ఊరేగింపుగా తరలింది. ఈ సందర్భంగా వినాయక శిబిరాల వద్ద భక్తి పాటలతో హోరెత్తించారు. అనంతరం వినాయక ప్రతిమను ట్రాక్టర్లలో ఎక్కించారు. బాణసంచా వేడుకలు నడుమ తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. బై బోలో గణేష్ మహారాజ్‌కి అంటూ రంగుల చల్లుకుంటూఊరేగింపుగా కొనసాగించారు. ఎల్‌వీఆర్ ఫ్యాక్టరీ పక్కనే ఉన్న నీటి గుంటలో, రామాపురం క్వారీ పక్కనే ఉన్న నీటి గుంటల్లోను వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు. చావడి వద్ద, పద్మావతి నగర్‌లో వినాయక శిబిరాల వద్ద ప్రసాదాలు పంపిణీచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇంద్రయ్య, రాజేష్, సాయి, బాల, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సైన్స్ సెమినార్ పోటీలు

నగరి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:



స్థానిక పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి సైన్స్ సెమినార్ పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి పి.ఎన్.శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తృణదాన్యాల ఆవశ్యకత గురించి చక్కగా వివరించారు. ఈ పోటీల్లో ధరణి(9వ తరగతి, బాలికల ఉన్నత పాఠశాల), బృంద(9వ తరగతి ఏకాంబరకుప్పం జడ్పీహెచ్ఎస్), షిమ్‌రాన్ ఫిరోజ్(9వ తరగతి పుదుపేట జడ్పీహెచ్ఎస్), జ్యోతికృష్ణ(10వ తరగతి పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల) విజేతలుగా నిలిచారు. వీరికి ఎంఈవో బహుమతులు ప్రదానం చేశారు.

## గోవింద భక్తులకు అన్నదానం

నగరి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:



స్థానిక ఓంశక్తి ఆలయం వద్ద తమిళనాడు ఓచ్చేరి నుంచి విచ్చేసిన సుమారు వెయ్యి మంది గోవింద భక్తులకు పట్టణ పరిధిలోని పలువురు దాతలు అన్నదానంచేశారు. దీంతో ఓం శక్తి ఆలయ ఆవరణలో పాటు రహదారికూడా గోవింద భక్తులతో నిండిది. ఆలయంలో గోవింద భజనలు మిన్నంటాయి. భజన అనంతరం ఆలయంలోని గోవింద భక్తులతో పాటు, పాదచారులకు కూడా అన్నదానం చేయడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్ముగం, పెరుమాళ్, రమేష్, గోపాల్‌రెడ్డి, దయానిధి, మునికృష్ణారెడ్డి, ఎల్లప్పరెడ్డి, కుమార్, వేలు, రామ్మోహన్, కృపానిధి, అశోక్, రామూర్తి, బాలాజీ, ఆనంద్, యుగంధర్, జగన్, హరిపోతన్, పొన్ను రంగం తదితరులు పాల్గొన్నారు.

## అరుణ కాలనీలో అంబరాన్నంటిన "గణేష్ నిమజ్జన మహోత్సవం"

మూడు రోజులు మూడు పూటలు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు

చంద్రగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



చంద్రగిరి పొలిమేరలోని తొండవాడ అరుణ కాలనీలో బుధవారం కాలనీ వాసులు గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని అంబరాన్నంటేలా నిర్వహించారు. కాలనీ ప్రజలు నిర్మించుకున్న శ్రీ బాల వినాయకస్వామి ఆలయంలో యువకులంతా ఒక్కటై వినాయక చవితి ఉత్సవాలను మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం మూడు రోజులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వందలాధి మంది భక్తులకు అన్నదానాధి కార్యక్రమాలను ఘంగా నిర్వహించారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొండంత దేవుడైన శ్రీబాలవినాయక స్వామి ఆలయంలో భారీ వినాయక స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని వినాయక చవితి ఉత్సవాలను కాలనీ వాసులు సుఖసంతోషాల నడుమ వైభవంగా జరుపుకున్నారు. బుధవారం సాయంత్రం బ్యాండు బాజాలు, భాణా సంఛా పేలుళ్ళ నడుమ గణేష్ నిమజ్జన మహోత్సవం ఉత్సాహంగా జరుపుకున్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు 150 ఎంపిక

నియోజకవర్గ ఎస్‌జిఎఫ్ ఎంపిక పోటీలకు 350 మంది

జిల్లా వ్యాయామ సంఘం కార్యదర్శి సుబ్రమణ్యం రెడ్డి

చంద్రగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



స్థానిక శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 150 మంది క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా వ్యాయామ సంఘం కార్యదర్శి సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం, పాకాల, రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండలాలకు చెందిన అండర్ -14. అండర్ -17 బాల బాలికలు వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, బాల్ బ్యాట్మెంటన్, యోగ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 6 మండలాల నుండి 350 మంది క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 150 మంది క్రీడాకారులు చిత్తూరు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ ఎంపిక కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం రమణారెడ్డి, పిడిలు శకుంతల, పూర్ణా పర్యవేక్షించినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు వివిధ పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాదవరెడ్డి, మాజీ మండల కో అప్షన్ సభ్యుడు మస్తాన్, ఎస్ఎంసి చైర్మన్ రుక్మిణీ ఎంపికైన క్రీడాకాలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిలు మదన్‌మోహన్, ప్రభాకర్, మునిశేఖర్, నిరంజన్, రామకృష్ణ, పళని, నాగమల్లేశ్వరీ పాల్గొన్నారు.

## రెవెన్యూ రికార్డులను సరిదిద్దడానికే రీ సర్వే

ఆర్ఐ కృష్ణమ్మ

రామచంద్రాపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



రెవెన్యూ రికార్డులను సరిదిద్దడానికే ప్రభుత్వం రీ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆర్ఐ కృష్ణమ్మ తెలిపారు. బుధవారం బ్రాహ్మణ కాలువలో రీ సర్వేను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల పొలాల హద్దులను సమగ్రంగా సర్వే చేసి చూపించడం జరుగుతుందన్నారు. రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫోటోలు, మొబైల్ నంబర్‌ను రెవెన్యూ అధికారులకు అందజేసి సహకరించాలని కోరారు. ఈ క్రమంలోనే బ్రాహ్మణ కాలువ రైతులు తాము కష్టపడి సంపాదించుకున్న ఆస్తుల రికార్డులపై ప్రజాప్రతినిధుల ఫోటోలు పెట్టుకోవడం ఏమిటని రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ రికార్డులపై ప్రజా ప్రతినిధుల ఫోటోలను ముంద్రించే పక్షంలో తమకు రీ సర్వే అవసరంలేదని తేల్చిచెప్పారు. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు రైతుల సమస్య ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ హేమకుమార్, విఆర్‌ఓలు సతీష్‌కుమార్, ప్రసాద్, విలేజ్ సర్వేయర్లు షణ్ముగం, గుణశేఖర్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గరుడ సేవ సందర్భంగా భక్తులకు మెరుగైన సేవలు అందిస్తాం

జిల్లా ప్రజా రవాణా అధికారి టి. చెంగల్ రెడ్డి

తిరుపతి రవాణా, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

తిరుమలలో శ్రీ వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 22 వ తేది శుక్రవారం గరుడ సేవ సందర్భంగా భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి టి. చెంగల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి రైల్వే స్టేషన్, గోవిందరాజ సత్రములు, శ్రీనివాసం, లీలా మహల్ సర్కిల్, కపిల తీర్థం, అలిపిరి బాలాజీ బస్టాండు నుంచి తిరుమలకు బస్సులు నడపడం జరుగుతుందన్నారు. టిటిడి, పోలీసు వారు నిర్దేశించిన ద్విచక్ర వాహనాలు పార్కింగ్ నాలుగు చక్రాల పార్కింగ్, టూరిస్ట్ బస్సుల పార్కింగ్‌ల వద్ద తిరుపతి తిరుమల ఘాట్ టిక్కెట్లు బుకింగ్ ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అక్కడి నుంచి తిరుమల వెళ్ళుటకు బస్సులు కూడా ఏర్పాటు చేయడమైందన్నారు. అలాగే చెన్నై, వేలూరు, తిరువణ్ణామలై, తిరుత్తణి, కంచి, పాండిచ్చేరి, కృష్ణగిరి, బెంగళూరు తదితర ఇతర రాష్ట్రముల ప్రదేశములకు తిరుపతి బస్టాండ్ నుంచి ప్రత్యేక సర్వీసులు నడుపబడుతాయన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవములకు సాధారణ రోజులలో నిమిషమునకు ఒక బస్సు చొప్పున 3930 ట్రిప్పులతో 16000 మంది భక్తులను, గరుడ సేవ రోజు నిమిషానికి రెండు బస్సుల చొప్పున 5456 ట్రిప్పులతో 22000 మంది భక్తులను చేర వేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు.

# తిరుపతి డివిజన్

## ఆర్టీసిలో గిఫ్ట్ బాక్స్ పథకం

పుత్తూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :



పుత్తూరు ఆర్టీసి డిపోలో కొత్తగా గిఫ్ట్ బాక్స్ పథకం ప్రవేశపెడుతున్నట్లు డిపో మేనేజర్ ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుత్తూరుతో పాటు పరిసర ప్రాంతాల ప్రయాణీకులు తమ టిక్కెట్ వెనుక భాగంలో తమ పేరు, ఫోన్ నెంబరు రాసి తాముప్రయాణించిన బస్సులో వున్న బాక్స్‌లో వేయాలని తెలిపారు. ప్రతి నెల 5, 30వ తేదీల్లో గిఫ్ట్ బాక్స్ తెరిచి లక్కీ డ్రాలో ఒకటి, రెండు, మూడు బహమతులను ప్రకటిస్తామన్నారు. అందువల్ల పుత్తూరు పుర ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## చంద్రబాబు కడిగిన ముత్యంగా బయటకు వస్తారు

గాలి గోపినాథ్

పుత్తూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అవినీతి మరకలు అంటించడం ఎవరి తరమూ కాదని, ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాలి గోపినాథ్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ నగరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గాలి భానుప్రకాశ్ ఆదేశాల మేరకు బుధవారం మునిసిపాలిటీలోని 20వ వార్డులోని వినాయకపురంలో పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హిమగిరి ఆధ్వర్యంలో బాబుతో మేము సైతం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్‌లో స్కామ్ జరగలేదని, ఆధారాలు లేకుండా చంద్రబాబును ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కక్ష సాధింపు చర్యలో భాగంగా అక్రమంగా అరెస్టు చేయించారని ఆరోపించారు. కార్యక్రమంలో పట్టణ ఐటిడిపి సమన్వయకర్త ఈశ్వరయాదవ్, రూరల్ విభాగం మాజీ అధ్యక్షుడు కరుణ యాదవ్, నాయకులు జానకిరామయ్య, వినోద్, కుశలకుమార్, మహ్మద్ రఫీ, హమీద్ బాషా, ఆరేటమ్మ, హేమాద్రి, జీవా, గిరీష్, చైతు, మనోజ్, వంశీ, తనోజ్, పెద్దబ్బ తదితరులు పాల్గొన్నారు.

## మిలటరీ స్కూల్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (క్రీడ), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

2024 – 2025 విద్యా సంవత్సరానికి ఎంపిక పరీక్ష ద్వారా 6వ తరగతి (బాలబాలికలకు), 9వ తరగతులకు (బాలురు మాత్రమే) అడ్మిషన్ల కొరకు జాతీయ స్థాయిలో జరగనున్న రాష్ట్రీయ మిలటరీ స్కూల్స్ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని, దరఖాస్తులకు చివరి తేదీ 18 అక్టోబర్ 2023 అని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం ఉచిత పోటీ పరీక్షల సమాచార కేంద్రం అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు వయసును బట్టి 4వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు చక్కటి అవకాశం కలదు. మరిని వివరాల కొరకు 8688888802, 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరన్నారు.

## రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో అక్కినేని జయంతి వేడుకలు

తిరుపతి రవాణా, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



తెలుగు చలనచిత్ర సీమలో నవల నాయకునిగా తెలుగు వారి హృదయాల్లో చిరస్మరణీయమైన స్థానం సాధించిన అక్కినేని నాగేశ్వరరావు అని, రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి అన్నారు. అక్కినేని నాగేశ్వ రావు జయంతి సందర్భంగా రాయలసీమ రంగస్థల కార్యాలయంలో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రక జానపద భక్తిరస కుటుంబ కథా పరమైన చిత్రాల్లో విభిన్న పాత్రల్లో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకున్న నటుడు అక్కినేని నాగేశ్వర రావు అని కొనియాడారు. శత జయంతి ఉత్సవాలు జరుపుకున్న ఆయన చిరస్మరణీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెఎస్ రాజా అక్కిపల్లి మునికృష్ణ యాదవ్, సాంబోలు హరినాథ్, పి. సుబ్రమణ్యం రెడ్డి, కే. కేశవరెడ్డి, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరు ఎంపీడీవోగా ప్రసాద్

పుత్తూరురూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:



పుత్తూరు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగాపని చేస్తున్న ఇందిరమ్మ వ్యక్తిగత కారణాల వల్లసెలవుపై అమెరికా వెళ్లినందుకు ఆమె స్థానంలో పి.ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన చిత్తూరు జిల్లా ప్రజా పరిషత్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ప్రసాద్‌ని పుత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టడం జరిగిందని ఆయన బుధవారం తెలిపారు.

## వైభవంగా శ్రీ వేణుగోపాలుని పరిణయం

పుత్తూరురూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:



పుత్తూరు మున్సిపల్ పరిధిలోని మద్ది కృష్ణాపురం గ్రామంలో వెలసిన శ్రీ బామ రుక్మిణీ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం లో కృష్ణాష్టమి ఉత్సవాలు సందర్భంగా బుధవారం ఆలయంలో విశేష పూజలు చేశారు. ఉదయం విఘ్నేశ్వర పూజ కలశ స్థాపన నవగ్రహ పూజ, హోమంప్రత్యేక హోమాలు నిర్వహించి అనంతరం వైభవంగా పరిణోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం రాత్రి, మంగళ వాయిద్యాలు నడుమ పురవీధుల్లో స్వామి, అమ్మవార్లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ఊరేగించారు. భక్తులు స్వామివార్లకు మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు రాజగోపాల్, ఎర్రబ్బ, శంకర్‌నాయుడు, జ్ఞానశేఖర్, అజిత్, మోహన, ధన కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరులో బీజేపీ నాయకులు సంబరాలు

పుత్తూరురూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు డా. పురంధేశ్వరి ఆదేశాల మేరకు చారిత్రాత్మకమైన కొత్త పార్లమెంట్ భవనంలోపార్లమెంట్‌నమావేశం ప్రారంభమైందని 'నారీశక్తి వందన్ చట్టం" పార్లమెంట్ అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. ఈ ఘట్టాన్ని పురస్కరించుకుని పుత్తూరు మండలంలో బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఎం.నిషిధ రాజు ఆదేశాల మేరకు పుత్తూరు మండలం కార్వేటినగరం రోడ్డులోని ఏఎండీ మహాలు మహిళా విద్యార్థుల్లో కలసి మండల అధ్యక్షుడు నాయకత్వం వహిస్తూ టపాకాయలు పేలుస్తూ గౌరవ ప్రధాన మంత్రి మోదీకి అభినందనలు తెలుపుతూ వేడుకలు నిర్వహించారు. బిల్లును ప్రవేశపెట్టినందుకు పుత్తూరు మండలం అధ్యక్షుడు శ్రీధర్ మరోసారి ప్రధాన మంత్రి మోదీకి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలోబీజేపీపుత్తూరుమండలఅధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మునస్వామి, బీజేవైఎం రూరల్ అధ్యక్షుడు ప్రకాష్, నగరి సోషల్ మీడియా కన్వీనర్ వేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

## ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి బహుమతులు పొందండి - డిపో మేనేజర్

పుత్తూరురూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:

పుత్తూరు ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో కొత్తగా గిఫ్ట్ బాక్సు పథకాన్ని ప్రవేశపెడుతున్నామని డిపో మేనేజర్ తెలిపారు. ఈ పథకంలో భాగంగా ప్రయాణికులు తమ టికెట్ వెనుక భాగంలో తమ పేరు, ఫోన్ నంబరు రాసి వారు ప్రయాణించిన బస్సులో గల బాక్సులో వేయాలని తెలిపారు. డిపో మేనేజరు ప్రతి నెల 5,30 తేదీల్లో గిఫ్ట్ బాక్సును తెరచి లక్కీ డ్రాలో 1వ,2వ,3వ బహుమతులను ప్రకటిస్తారని తెలిపారు. కావున పుత్తూరు పుర ప్రజలు, పరిసర ప్రాంత ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## రాష్ట్ర స్థాయి ఘట్ కా ఛాంపియన్ షిప్‌లో రాణించిన విద్యార్థినిలు

తిరుపతి(విద్య) సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



ఈనెల 17వ తేదీ తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో జరిగిన మూడవ రాష్ట్ర స్థాయి ఘట్ కా ఛాంపియన్ షిప్‌లో తిరుపతి శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరచి బంగారు, వెండి పతకాలు సాధించారు. ఇందులో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎ.ధనూష(సిఈసి) గోల్డ్ మెడల్, బి.వరలక్ష్మి(హెచ్ఈసి) సిల్వర్ మెడల్ సాధించారు. వీరు అక్టోబర్ 10 నుండి 13వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగబోవు జాతీయ స్థాయి ఘట్ కా ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా॥సి.భువనేశ్వరి ప్రత్యేకంగా అభినందించి, జాతీయ స్థాయిలో సైతం ఇదేవిధంగా రాణించి కళాశాలకు, టిటిడి విద్యాసంస్థలకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, సామాజిక నైపుణ్యాలు, నాయకత్వ పటిమను పెంపొందించి పలు రకాల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. పతకాలు సాధించిన విద్యార్థినిలను ప్రోత్సహించి, అలాగే వారికి శిక్షణ కల్పించిన ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని ఆమె అభినందించారు.

